# వారివి చీకటి కలయికలు, ఒప్పందాలు

- నన్ను ఓడించేందుకు ప్రతిపక్ష నాయకుల ప్రయత్నాలు
- గతంలోనూ ఒక్కటైన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు
- పసలేని విమర్శలు తప్ప, పాలనపై వారికి పట్టు లేదు
- నన్ను మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 16 : ప్రతిపక్ష నాయకులు చీకటి కలయికలు, రాజకీయ ఒప్పందాలు చేసుకుంటున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకులు ఒక్కటై తనను ఓడించే ప్రయత్నాలు చేస్తున్నారని, 2014, 2018 ఎన్నికల్లోనూ వారు చీకటి ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. 2014లో ఇద్దరు ఒక్కటై తనను ఓడించగా, 2018లో వారు రెండు నియోజకవర్గాల్లో పోటీ చేశారని, కానీ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించారని తెలిపారు. అదే మాజీ ఎమ్మెల్యేలు రెండు నెలల ముందే మళ్లీ ప్రజల్లోకి వచ్చారని, మరో నెల తర్వాత మళ్లీ స్లీపింగ్ మోడ్‌లోకి పోతారని చెప్పారు. గత పాలకులు ఐదారు సార్లు ఓట్లు వేయించుకుని, ప్రజలకు మొండిచేయి చూపారని తెలిపారు. వారికి పాలనా వ్యవస్థపై పట్టు లేదని, పసలేని విమర్శలు తప్ప ఈ ప్రాంతానికి ఏం చేస్తారో చెప్పగలిగే స్పష్టత లేదన్నారు. ఒక విజనరీ ఆలోచనతో ముందుకెళ్తున్న తనకు సీఎం కేసీఆర్ మళ్లీ అవకాశం కల్పించారని పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఖ్యాతిని తండా, పల్లెల నుంచి అసెంబ్లీకి వినిపించానని తెలిపారు. తన రెసిడెన్సీ కూడా ఇక్కడేనని, ఎమర్జెన్సీ సమస్యలు ఎదురైనా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాల ధర్నాలు, నిరసనలకు అవకాశం లేకుండా పనిచేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలకు బతికునిచ్చామని చెప్పుకునే బీజేపీ నాయకులు పత్తాలేకుండా పోయారన్నారు. అన్ని వర్గాల కులాలకు సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు మరోసారి తనకు ఇవ్వాలని కోరారు. మళ్లీ కేసీఆర్ వస్తేనే మన రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రంగాయ, రామప్ప, పాకాల చెరువు ప్రాజెక్టులతో రెండు పంటలకు సమృద్ధిగా సాగు నీరు అందించి రైతుల పాదాలు కడిగే అవకాన్ని ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. మెడికల్ కళాశాల వంటివి పూర్తి కావాలంటే తనను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. తాను 2014లోనే గెలిచి ఉంటే నియోజకవర్గంలో అభివృద్ధి మరోలా ఉండేదన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి ఎన్నో ప్రత్యేక పథకాలను తీసుకువచ్చి అన్నివర్గాల ప్రజలకు అందించానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి పురోగతి స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. పట్టణంలోనూ చాలావరకు పనులు పూర్తయ్యాయని, మినీ ట్యాంక్‌బండ్ గతంలోనే తాను తీసుకురాగా టెండర్లు వేసి పనులు కాకుండా ప్రతిపక్ష నాయకుడు కుట్రలు చేశారని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ కిషన్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, రైతు సమన్వయ కమిటీ రాష్ట్ర మెంబర్ రాయిడి రవీందర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, నల్లా మనోహర్‌రెడ్డి, గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, మేఘ్యానాయక్ పాల్గొన్నారు.


మొక్కలను పరిశీలిస్తున్న ఫాతిమామేరీ

## హరితహారం మొక్కలను సంరక్షించాలి

నర్సంపేట రూరల్, అక్టోబర్ 16: హరితహారం మొక్కలను సంరక్షించాలని ఈజీఎస్ ఏపీవో ఫాతిమామేరీ అన్నారు. సోమవారం మండలంలోని ముత్యాలమ్మతండా ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న హరితహారం మొక్కలను పరిశీలించారు. అంతకుముందు పంచాయతీ కార్యదర్శి మహేశ్ ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది మొక్కల చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఆమె మాట్లాడుతూ మొక్కలను పెంచడం మన బాధ్యత అన్నారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-IV Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Velpula Vijender S/o Velpula Ravi Resident of H.No. 23-3-105/3, Thurpuwada, Shayampet (V), Kazipet (M), Hanamkonda by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 07 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House with open place bearing municipal H.No. 23-3-105/3 to an extent of 245.00 Sq.yds or 204.84 Sq.mts situated at Shayampet Jagir Village, Kazipet Mandal of Hanamkonda District within the limits of GWMC, Warangal and SRO Warangal RO is bounded by East: Open plot of Velpula Prabhakar, West: H.No. 23-3-103/2 of Velpula Rajesh, North: 15fts wide Road, South: Open plot of Velpula Prabhakar.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

# నన్నపునేని గెలుపు కోసం భారీ ర్యాలీ

**బీ ఫారం అందుకున్న సందర్భంగా భద్రకాళీ అమ్మవారికి పూజలు**

కాశీబుగ్గ, అక్టోబర్ 16: వరంగల్ తూర్పు బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. బీఫారం అందుకున్న అనంతరం ఆయన శ్రీ భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి పెద్ద సంఖ్యలో గులాబీ దండు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఎంజీఎం మీదుగా పోచమ్మమైదాన్, కాశీబుగ్గ చౌరస్తా, కలెక్టరేట్ మీదుగా పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో బీ ఫారం అందుకుని వరంగల్ తూర్పు ప్రజల ఆశీర్వాదం పొందుతూ మమేకంగా కారు పైనుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీగా బట్టల బజార్‌లోని వేంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

### వేంకటేశ్వరుడి కృప ఉండాలి

గిర్మాజీపేట: ఎన్నికల్లో వేంకటేశ్వర స్వామి కృప ఉండాలని తూర్పు ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. సీఎం కేసీఆర్ బీ ఫారం అందుకున్న సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే బైక్ ర్యాలీగా బట్టలబజార్‌లోని వేంకటేశ్వర ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ గందె కల్పన–నవీన్ దంపతులకు ఆలయ వంశపారంపర్య చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. కార్పొరేటర్లు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-II Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Mohd. Kaleem Pasha S/o Yakub Pasha Resident of H.No. 14-8-5, Charbouli, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Open plot No. 29 (Part) to an extent of 100 Sq.yds or 83.61 Sq.mts in Sy.No. 454/A1 situated at Fort Warangal village and Mandal of Warangal City and District within the limits of GWMC, Warangal and SRO Warangal Fort is bounded by East: Remaining open plot No. 29 (Part) of Vendor (Herein), West: Open plot No. 28, North: Proposed 30fts wide Road, South: Open plot No. 30 of Umme Salma.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

# మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి

**వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

పోచమ్మమైదాన్, అక్టోబర్ 16 : మైనార్టీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఎల్‌బీ నగర్ ఈద్గాలో ఆదివారం అర్ధరాత్రి మజ్లిస్ ఏ ఓలమ వాల్ హుఫాజ్ ఆధ్వర్యంలో జరిగిన ముషాయిరాకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఖాదీ విలేజ్ బోర్డు చైర్మన్ మౌలానా యూసఫ్ జాహెద్, మౌలానా అతికూర్, రెహమాన్, మౌలానా మునావర్, హిజాజ్ అహ్మద్, అబ్దుల్ అజీమ్, ఐయూబ్ కాస్మీ, నజీరోద్దీన్, మౌలానా మహ్మద్ ఫషీయోద్దీన్ కాస్మీ, మౌలానా హరూల్ రషీద్, కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్, పలు డివిజన్ల అధ్యక్షులు ఇక్బాల్, యాకుబ్ పాషా, ఉర్దూ భవన్ షాదీఖాన్ చైర్మన్ ఆజం అహ్మద్, మతిన్, షాకీర్ పాల్గొన్నారు.


ఎల్‌బీ నగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-IV Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Bhukya Saraiah S/o Bhukya Dharsu Resident of H.No. 2-208, Nirupunagar, Komatipally, Hasanparthy by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 07 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Open plot No. 8 to an extent of 244.16 Sq.yds or 204.14 Sq.mts in Sy.No. 390/B/1 is bifurcated as 390/b/1/ఇ situated at Bheemaram Village, Hasanparthy Mandal of Hanamkonda District within the limits of GWMC, Warangal and SRO Warangal RO is bounded by East: 30fts Wide Road, West: Open land belongs to others, North: Open plot No.9, South: Open plot No.7.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-IV Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Bhukya Rajkumar S/o Bhukya Balu Resident of H.No. 31-2-286, Nirupnagar, Komatipally, Hasanparthy by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 07 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Open plot No. 3 to an extent of 160.33 Sq.yds or 134.05 Sq.mts in Sy.No. 390/B1 situated at Bheemaram Village, Hasanparthy Mandal of Hanamkonda District within the limits of GWMC, Warangal and SRO Warangal RO is bounded by East: Plot No.2 of Devoju Bhargav, West: Plot No.4 of K. Ramesh, North: 40fts wide Road, South: Land of Bhukya Balu.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

VAAGDEVI COLLEGES
CET CODE: VAGE
VAAGDEVI
COLLEGE OF ENGINEERING
Autonomous | Accredited by NAAC with 'A' Grade | JNTUH Recognised Research Centre
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal-506 005, Telangana State

ADMISSION NOTIFICATION - M.TECH
Spot Admissions for the A.Y. 2023-24

Interested candidates can attend the Spot Admissions in to the following M.Tech Specilizations with all original certificates and prescribed fee on **17.10.2023 by 10:30am.**

- Structural Engineering
- Power System Control & Automation
- VLSI System Design
- Power Electronics
- Thermal Engineering
- Computer Science and Engineering

**Note:** Admissions will be made as per the Convener, TSPGECET-2023.

Date: 16.10.2023
Sd/- Principal

8886536969
www.vaagdevi.edu.in